క్లుప్తంగా

ఎగ్జిట్ పోల్‌పై నిషేధం: కలెక్టర్

వనపర్తి: దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు ఎగ్జిట్ పోల్ వెల్లడించడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 6 నుంచి ఒపీనియన్ పోల్‌ను సైతం నిషేధించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న జరిగే 4వ విడతలో తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని, మిగిలిన మూడు విడతల ఎన్నికలు జూన్ 1 సాయంత్రం 6 వరకు ముగుస్తాయని.. అదేరోజు సాయంత్రం 6.30 వరకు అన్ని మీడియా వ్యవస్థలు ఎగ్జిట్ పోల్‌ను వెలువరించవద్దని సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు నిబంధనలు వర్తిస్తాయని.. గమనించాలని కోరారు.

మజ్జిగ పంపిణీ

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి ఆలయంలో గణపతి సచ్చిదానంద స్వామిజీ, బాలదత్త విజయానంద తీర్థ స్వామిజీ భక్తులు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. అక్షయ తృతియ సందర్భంగా బ్రాహ్మణులకు, పేద వారికి నీళ్లు, మజ్జిగ, పెరుగు, కొత్తబట్టలు, ఇతర వస్తువులను దానం చేస్తే మంచి జరుగుతుందని ఆలయ ధర్మకర్త వెంకటరమణ తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, గాడీల ప్రశాంత్, అయ్యన్న తదితరులు ఉన్నారు.

చిన్నారి శ్రుతికి అభినందన


పాన్‌గల్: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గతేడాది డిసెంబర్‌లో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు సాధించిన చిన్నారి శ్రుతిని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అభినందించారు. చిన్నారి శృతి సింగోటం గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారుడు గుడిసె శివలింగం కుమార్తె. మండల కేంద్రంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, గోవర్ధన్‌సాగర్, మధుసూదన్‌రెడ్డి, వాల్మీకినాయుడు, దర్గయ్యనాయుడు తదతరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి



పాన్‌గల్/ఖిల్లాఘనపురం: మండలంలోని కేతేపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిరణ్‌కుమార్‌రెడ్డి (43) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఉపాధ్యాయుడి అకాల మరణంతో కేతేపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. కిరణ్‌కుమార్‌రెడ్డి ఖిల్లాఘనపురం మండలంలోని రుక్కన్నపల్లిలో ప్రాథమిక పాఠశాలలో 13 ఏళ్లుగా ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య శ్రీలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీలత ఖిల్లాఘనపురంలో ఉప్పరిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని బాధిత కుటుంబాన్ని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సమర్థతకే ఓటేద్దాం



వనపర్తి టౌన్: లోక్‌సభ ఎన్నికల్లో సమర్థత కలిగిన నాయకులను ఓటేసి గెలిపిద్దామని హ్యూమన్ రిసోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రిసోర్స్ జిల్లా అధ్యక్షురాలు హసీనా మాట్లాడుతూ.. సమర్థత కలిగిన నాయకులను ఎన్నుకుంటేనే ప్రస్తుత, భవిష్యత్ తరాలు బాగుపడతాయన్నారు. డబ్బు, మద్యం, చీరలు తదితర వాటికి ప్రజలు లొంగకుండా నిజాయితీగా ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. వంద రుపాయలు ఇచ్చి ఓటు వెయ్యమనే నాయకుడు, ఎన్నికల్లో రూ.10 లక్షలు ఖర్చు చేసే నాయకుడు గెలిచాక పెట్టుబడి పెట్టినదాని కంటే ఎక్కువే పోగు చేసుకునేందుకు అక్రమాలకు పాల్పడతారని వివరించారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

అమరచింత: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీటిని అందించాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. చెట్టుచెట్టుకు నీరు కార్యక్రమంలో భాగంగా మస్తీపురం, ధర్మపురం, నాగల్‌కడ్మూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లతో పాటు వాటర్ ట్యాంకర్లను అందించిందన్నారు. మొక్కల సంరక్షణ కోసం ఉపాధి హామీ పథకం ద్వార వాచర్లను నియమించి రోజువారీగా ఉదయం, సాయంత్రం నీటిని అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఈసీ రఘు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమం



పెద్దగడలో మాట్లాడుతన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి: జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంలో ఉండే సంతోషం వేరని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఆయన స్వగ్రామం పెద్దదగడలో మాట్లాడుతూ గతంలో ఎప్పుడు రానంత మెజార్టీని 2023 ఎన్నికల్లో అందించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతు ఇచ్చినట్లుగానే నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ఓట్లు వేసి ఆదరించాలని కోరారు.

మదనాపురం: బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు వాగ్దానాలతో గెలిచేందుకు నాటకాలు ఆడుతున్నాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మదనాపురం, దుప్పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, గజ్జల నాగన్న, జగదీష్, వడ్డె కృష్ణ, శేఖర్, నజీర్, టీసీ నాగన్నయాదవ్, కరాటే శ్రీను, హనుమాన్‌రావు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ మహబూబ్‌నగర్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో చంద్రశేఖర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, శంకర్‌యాదవ్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాయిణిపేటలో..

మండలంలోని రాయిణిపేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పాండురంగయ్య నాయకులతో కలిసి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బీరం రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎల్లస్వామినాయుడు, కురుమన్న, ఉప్పరి వెంకటయ్య, మద్దిలేటి, పరమేష్, శివయాదవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, శ్యాం, తౌఫిక్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ నుంచి మక్తల్‌లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు మండలంలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ శేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: హస్తం గుర్తుకు ఓటువేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీమెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్‌రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి మున్సిపాలిటీతో పాటు మండలంలోని సూగూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

శ్రీరంగాపురం మండలంలో..


నాగరాల, తాటిపాములలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు రాములుయాదవ్ ఆధ్వర్యంలో మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కారుపాకుల వెంకట్రాములు, గొని కోదండరామిరెడ్డి, రాజశేఖర్‌గౌడ్, షన్ముఖి, బుచ్చన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పల్లి బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి




వనపర్తిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు




అమరచింతలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శ్రీహరి

బసవేశ్వరుడి సేవలు మరువలేనివి



వనపర్తిలో బసవేశ్వరుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, నాయకులు



పెబ్బేరులో..

వనపర్తి టౌన్: వీరశైవ సంప్రదాయాన్ని మహోజ్వలంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప శైవ భక్తుడు బసవేశ్వరుడని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విశ్వగురువు బసవేశ్వరుడి 890వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బసవేశ్వరుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. కుల, మత, వర్గ వ్యవస్థను రూపుమాపేందుకు, స్త్రీ, పురుష అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన అభ్యుదయవాది అని కొనియాడారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, పరమేశ్వరచారి, గంగాధరచారి, మహేశ్వరం లింగాయత్, మల్లికార్జునయ్య, శివ ప్రసాద్, రమణ ప్రసాద్, వీరభద్రయ్య శెట్టి, అంబికా దేవి, గంధం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో శుక్రవారం వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షుడు సిద్దం నాగరాజు ఆధ్వర్యంలో బసవ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ కుటుంబ సభ్యులు బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బునాదిపురం కోరే నరేందర్, ఎల్ రాజశేఖర్, మహేష్, నాగ మల్లయ్య, శివకుమార్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్‌పాడుకు 27 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మదనాపురం: మండలంలోని రామన్‌పాడు జలాశయంలో శుక్రవారం 1,011 అడుగుల నీటిమట్టం ఉందని ఏఈ సింగిరెడ్డి రనీల్‌రెడ్డి తెలిపారు. జూరాల ఎడమ కాల్వ నుంచి నీటి సరఫరా లేదని.. సమాంతర కాల్వ ద్వారా 27 క్యూసెక్కుల వరద వస్తోందని వివరించారు. తాగునీటి అవసరాలకు రోజు 20 క్యూసెక్కులు వినియోగిస్తున్నామన్నారు.

మాజీ ఎమ్మెల్యే వాహనం తనిఖీ



కొత్తకోట రూరల్: ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాల్లో పాల్గొని తిరిగి అన్నసాగర్‌కు వెళ్తుండగా.. పెద్దమందడి మండలం మోజర్ల స్టేజీ సమీపంలో ఎన్‌హెచ్44పై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ దగ్గర పోలీసులు మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల సమీపంలో ఉన్న తెలంగాణ మోడల్ కళాశాలలో 2024-25 సంవత్సరానికిగాను ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైందని ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31 వరకు http://www.tsmodelschool.com/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిన్నంబావి: మడలంలోని పెద్దదగడలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాన్ని ఏపీఎం మద్దిలేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం 13శాతం ఉండేలా రైతులు చూసుకోవాలని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజ కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. రైతులు అకాల వర్షాల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాలకు తడసిన ధాన్యాన్ని మిల్లర్లు కొనేందుకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలని కోరారు. కార్యక్రమంలో నరసింహ, పాండు, వేణు, గంగన్న, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెబుదాం

పాన్‌గల్: మాదిగలను మోసం చేసిన బీఆర్‌ఎస్, బీజేపీలకు ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం జిల్లా నాయకులు బోరెల్లి సంగెం, రామస్వామి, వెంకటేష్, నర్సింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లురవికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైతే దళితుడి సీఎం చేస్తానని, ప్రతి కుటుంబానికి దళితబంధు, పేద దళితులకు మూడెకరాల భూమినిర్మిస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని దుయ్యబట్టారు.

ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యం

ఆత్మకూర్: ప్రధానమంత్రి మోదీతోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు గెలిపించాలని నాయకులు కోరారు. శుక్రవారం ఆత్మకూర్‌తో పాటు మండలంలోని గ్రామాల నుంచి నారాయణపేటలో ప్రధాని మోదీ బహిరంగ సభకు బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో పుర ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్ మహేశ్వరి, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, అనిల్‌గౌడ్, మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తమ్మలివిజయ్, నాయకులు సుప్రియ, ఆనంద్, బాలకృష్ణ, సద్దల వెంకట్, శ్యాం, సూరి, మహేందర్‌రెడ్డి, నరేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖిల్లాఘనపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఖిల్లాఘనపురం: ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే దేశానికి రక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోదీకి మద్దతు ఇవ్వాలని బీజేపీ జిల్లా పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ విక్రం, నాయకులు గోపి ముదిరాజ్, ఓబీసీ నాయకులు వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఖిల్లాఘనపురంలో పిరంకాని చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకుక వెళ్లిన వారు బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో అవినీతి లేని సుపరిపాలన అందించడంతో పాటుగా ప్రపంచంలో భారతావని ఖ్యాతిని ఇనుమడింపజేసిన నరేంద్ర మోదీని మూడోసారి ప్రధాన మంత్రిగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సాక అనిల్, వేముల మాదవ్, సిద్ది శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు, మునుగమోనిదిన్నె, అయ్యవారిపల్లి, కంచిరావుపల్లి గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ మద్దతుగా శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షులు గొని వేమారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, కార్తీక్, వెంకట్రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



గోపాల్‌పేటలో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



కేశంపేటలో పూజలు చేస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

గోపాల్‌పేట: పార్లమెంట్ ఎన్నికల తేదీ సమీపిస్తుండటంతో ఆయా పార్టీలకు చెందిన అగ్ర నాయకులు తమ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఆదిత్యారెడ్డి పార్టీ నాయకులతో కలిసి రేవల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. మల్లు రవి గెలవాలని కేశంపేట వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేయించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ వ్యవసాయశాఖ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో ప్రచారం చేశారు.

వృద్ధురాలిపై హత్యాయత్నం

కత్తితో గొంతు కోసిన వైనం



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీహరి

ఖిల్లాఘనపురం: ఓ వృద్ధురాలిపై హత్యాయత్నం జరిగిన ఘటన మండలంలోని సోళీపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మంగనూరు చంద్రమ్మ (60) గురువారం రాత్రి భోజనం ముగించుకొని ఇంటి ఎదుట మంచంపై పడుకుంది. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో ఆమె గొంతు కోశారు. శుక్రవారం ఉదయం చిన్న కోడలు లేచి చూడగా చంద్రమ్మ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూసి చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. చిన్న కోడలు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శ్రీహరి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వివరించారు. కాగా వృద్ధురాలి ఒంటిపై బంగారు ఆభరణాలు ఉన్నప్పటికీ ఒక్కటి కూడా తీసుకెళ్లలేదు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే హత్యాయత్నానికి ప్రయత్నించి ఉంటారని అనుమానిస్తున్నారు.

ఉరేసుకుని నవవధువు బలవన్మరణం

భర్త, మరిది వేధింపులే కారణమంటున్న కుటుంబ సభ్యులు, బంధువులు




గాయత్రి (ఫైల్)

కొత్తకోట రూరల్: పెళ్లైన మూడు నెలలకే భర్త, మరిది వేధింపులు తాళలేక ఓ నవ వధువు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాలకి చెందిన సుజాత, తిరుపతయ్యల కుమార్తె గాయత్రి(19)ని, వనపర్తి మండలం పెద్దగూడెంకి చెందిన బాలకృష్ణకు మార్చి 13న ఇచ్చి వివాహం చేశారు. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో బాలకృష్ణ, గాయత్రితో పాటు బాలకృష్ణ సోదరుడు శ్రీకాంత్ ముగ్గురు కలిసి ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త, మరిది వేధింపుల కారణంగా వారం రోజుల కిందట గాయత్రి పుట్టింటికి వెళ్లింది. పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి నచ్చజెప్పి భర్తతో గాయత్రిని పంపించారు. ఆ తర్వాత బుధవారం రాత్రి కర్మన్‌ఘాట్‌లోని అద్దె ఇంట్లో గాయత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన తల్లిదండ్రులు, బంధువులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. గాయత్రి మృతికి భర్త, మరిది శ్రీకాంత్ ఇద్దరు కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. శుక్రవారం పెద్దగూడెంలో గాయత్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

'నిత్యావసరాల ధరలు తారాస్థాయికి'

మదనాపురం: దేశంలో బీజేపీ అరాచక పాలనకు స్వస్తి పలకాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో ధరలు తారస్థాయికి చేరుకున్నాయని, పెద్ద నోట్ల రద్దుతో లక్షలాది మందికి ఉపాధి పోయిందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించకపోగా.. మరింతగా నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 44 శాతం వంట గ్యాస్ కొరత. 30 శాతం శానిటేషన్ సౌకర్యాలు లేనివారు, 41 శాతం సొంత ఇల్లు లేని పేదలు దేశంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకట్రాములు, విష్ణు, చెన్నయ్య, చిరంజీవి, మొగిలి, చీర్ల ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణలో ఎండీ జబ్బార్

అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను నమ్మొద్దు



అమడబాకుల శివారులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఆత్మకూర్‌లో..

కొత్తకోట రూరల్: అమలు కానీ హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని అమడబాకుల, భూత్కూర్, పామాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, చెన్నకేశవరెడ్డి, గాడీల ప్రశాంత్, ఆకుల శ్రీనివాసులు, రాములుయాదవ్, శేషిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామనంతాపురంలో..

మండలంలోని రామనంతాపురంలో ఎంపీపీ గుంత మౌనిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గరకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆత్మకూర్: కాంగ్రెస్, బీజేపీలు అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నాయని, కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ వార్డుల్లో, మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండ్ల రామకృష్ణ, కొత్తబోయ శేఖర్, రియాజ్‌అలీ, అజ్జర్, తోట రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరచింత: బీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, నరసింహులుగౌడ్, ఉపాధ్యక్షుడు బాలరాజ్, ఎస్‌ఏ రాజు, నాగభూషణంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ బాలరాజు, వెంకటయ్యనాయుడు, రాంచందర్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, హన్మంతు, యాదగిరి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని శాఖాపూర్‌వై, కంభాళాపురం, తాటిపాముల గ్రామాల్లో శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండల అధ్యక్షుడు వనం రాములు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, గౌడ్‌నాయక్, సత్యం యాదవ్, వడ్డె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని ముందలి తండా, వెనికి తండా, ఆముదంబండ తండా, కర్నెతండాల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కుమార్తె డాక్టర్ ప్రత్యూష బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, మండల సమన్వయ కర్త నందిమల్ల అశోక్, పురేందర్‌రెడ్డి, దేవిజానాయక్, గోపాల్, అమరేందర్, శవప్రసాద్, శ్వేత, రమేష్, మన్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: మండలంలోని కొన్నూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ పెంటయ్య బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బాలమణెమ్మ, జయంతమ్మ, అచ్యుతారెడ్డి, మొగిలన్న, మురళి పాల్గొన్నారు.

'బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు'

అమరచింత: బీజేపీ మరోమారు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగంలో ఉన్న రిజర్వేషన్లను రద్దు చేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించగా.. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కోసం ప్రతి ఒక్కరూ మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోషా,కుతుబ్, లక్ష్మీనారాయణశెట్టి, మల్లేష్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా పట్టణంలో సీపీఐ జిల్లాకార్యదర్శి విజయరాములు ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, మండల కార్యదర్శి రాబర్టు, నర్సింహశెట్టి, లక్ష్మీనారాయణశెట్టి, రవీందర్, కుతూబ్, మల్లేష్, ఖాజపీర్, రఫీక్, కాంగ్రేస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి పట్టణంలోని 21, 8 వార్డులో సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గందం మదన్, బాలరాజు, గట్టన్న, మన్యం, బీసన్న, మద్దిలేటి, కురుమయ్య, శేషయ్య, గొల్ల భాస్కర్ పాల్గొన్నారు.

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి, రాయినిపల్లి గ్రామాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డా.మల్లురవికి మద్దతుగా సీఐటీయూ జిల్లా నాయకుడు సూర్యవంశం రాము ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేష్‌నాయుడు, విండో డైరెక్టర్ ఉస్మాన్, దేవేందర్ నాయుడు, వాల్మీకినాయుడు, అంజి, హేమాద్రి, చంద్రశేఖర్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి పట్టణంలోని భగత్‌సింగ్, శ్వేతానగర్‌లో సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, చిన్నకురుమయ్య, చంద్రశేఖర్, నరేష్, నజీర్, అశోక్, లతీఫ్, రఘు, లీలావతి తదితరులు పాల్గొన్నా రు.